**విలేకరులు కావలెను**

**మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్ శనివారం 19 ఏప్రిల్ 2025 పేజీలు : 7 వెల : 2.00


## తెలుగు రాష్ట్రాలకు వాతావరణశాఖ కీలక హెచ్చరికలు




తెలుగు రాష్ట్రాలకు వాతావరణశాఖ కీలక హెచ్చరికలు జారీ చేసింది. ఈ రెండు రోజుల్లో పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వడగళ్ళ వానలు కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపింది. 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని, అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఈ మేరకు నైరుతి బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడినట్లు తెలిపింది. ముఖ్యంగా ఏపీలో మరో వారం రోజులు వర్షాలే వర్షాలు అవకాశం ఉందని తెలిపింది. మొదటి రెండు రోజులు 40 – నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని, పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వడగళ్ళ వానలు కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపింది. ఇక తెలంగాణకు కూడా భారీ వర్ష సూచన ఉన్నట్లు చెప్పింది. రెండు రోజుల పాటు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పలు చోట్ల కురిసే అవకాశం ఉన్నట్లు వెల్లడించింది.

## షాకింగ్ నిజం బయటపెట్టిన యువతి




రాత్రి ట్రైన్ లో ఒక్కతే ఉండటంతో తనపై ఒక వ్యక్తి అత్యాచారయత్నం చేశాడని.. దీంతో రన్నింగ్ ట్రైన్ నుంచి దూకినట్లు సదరు యువతి పోలీసులకు చెప్పింది. ఈ ఘటన తెలంగాణ వ్యాప్తంగా పెనుసంచలనంగా మారింది. దీనిపై రాజకీయంగా కూడా రచ్చ జరిగింది. కేంద్ర మంత్రి బండిసంజయ్ ఆదేశాల మేరకు యువతిని ప్రత్యేకంగా యశోద ఆస్పత్రిలో ఉంచి మరీ చికిత్స అందించారు. అయితే.. ఈ ఘటనలోయువతి పోలీసులకు బిగ్ షాక్ ఇచ్చింది. యువతి ఘటనను పోలీసులు సీరియస్ గా తీసుకున్నారు. దాదాపు.. ఆ ప్రాంతంలోని 250 సీసీకెమెరాలను జల్లెడ పట్టారు. అదే విధంగా 100 మంది అనుమానితుల్ని అదుపులోకి తీసుకుని విచారించారు . అయిన కూడా ఎలాంటి క్లూ మాత్రం దొరలేదు. దీంతో పోలీసులు యువతిని పలుమార్లు ఈ ఘటనపై మార్చి మార్చి ప్రశ్నలు వేయడంతో.. చివరకు తనపై అలాంటి అఘాయిత్యం ఏంజరగలేదని యువతి నిజం ఒప్పుకుంది. ఈ క్రమంలో యువతి చెప్పింది విని పోలీసులు బిత్తరపోయారు. ఎంఎంటీఎస్ లో రీల్స్ చేస్తుండగా.. కాలు జారీ కిందపడ్డానని చెప్పింది. ఒకవేళ తాను రీల్స్ చేస్తు పడ్డానని చెబితే.. ఇంట్లో వీపు విమానం మోత మోగిస్తారని భయపడి.. అత్యాచార యత్నం జరిగిందని నాటకం ఆడినట్లు ఒప్పుకుంది. దీంతో పోలీసులు మొత్తంగా ఇప్పటి వరకు ఈ ఘటనపై పడిన కష్టం అంతా వ్యర్థమని తెలిపోయింది. ఈ ఘటనపై రైల్వే పోలీసులు ప్రస్తుతం యువతిపై సీరియస్ గా ఉన్నారు.

## పిల్లలను చంపి ఆత్మహత్య చేసుకున్న తల్లి



ఖమ్మం జిల్లా సత్తుపల్లికి చెందిన గండ్ర వెంకటేశ్వర్‌రెడ్డి (38), తేజస్విని (33) దంపతులు గాజులరామారం బాలాజీ లేఅవుట్‌లో నివాసముంటున్నారు. వీరి కుమారులు ఆశిష్‌రెడ్డి (7), హర్షిత్‌రెడ్డి (4) ఒకటో తరగతి, నర్సరీ చదువుతున్నారు. వెంకటేశ్వర్‌రెడ్డి ఫార్మా ఉద్యోగి. తేజస్వినికి కొంతకాలంగా కంటిచూపు సమస్య ఉండడంతో మానసికంగా ఇబ్బంది పడుతోంది. ఆశిష్, హర్షిత్ ఇద్దరికీ శ్వాసకోశ సమస్య ఉంది. ప్రతి 3, 4 గంటలకు ఒకసారి ముక్కుద్వారా చుక్కలు వేయాలి. లేకపోతే శ్వాస తీసుకోవడానికి ఇబ్బంది పడతారు. ఈ విషయంలో భర్తతో అప్పుడప్పుడు గొడవలు జరిగేవి. గురువారం భర్త విధులకు వెళ్లాడు. మధ్యాహ్నం పిల్లలు ఇంటికొచ్చారు. ఈ విద్యా సంవత్సరంలో పాఠశాలకు ఇదే చివరిరోజు. వచ్చే సంవత్సరానికి పిల్లలకు కొన్ని పుస్తకాలు కూడా తెచ్చారు. సాయంత్రం 4 గంటలకు తేజస్విని పిల్లల మీద కోపంతో విరుచుకుపడింది. వేటకొడవలితో పిల్లల తల, మెడ భాగంలో విచక్షణారహితంగా నరికింది. ఆశిష్ అక్కడికక్కడే ప్రాణాలదిలాడు. తర్వాత అపార్టుమెంటు ఆరో అంతస్తు నుంచి తేజస్విని దూకి ఆత్మహత్య చేసుకుంది. కేకలు విన్న ఇరుగుపొరుగు వారు తేజస్విని ఫ్లాటులోకి వెళ్లి చూసి.. కొన ఊపిరితో ఉన్న హర్షిత్‌ను ప్రైవేటు ఆసుపత్రికి తరలించేలోగా మరణించాడు. భార్య, పిల్లల మరణంతో వెంకటేశ్వర్‌రెడ్డి కన్నీరుమున్నీరుగా విలపించాడు. ఘటనాస్థలిని బాలానగర్ డీసీపీ సురేశ్‌కుమార్ పరిశీలించారు. ఏడు పేజీల లేఖలో ఏముందంటే %ొ%. ఘటనా స్థలిలో తేజస్విని రాసినట్లుగా భావిస్తున్న ఏడు పేజీల లేఖ లభ్యమైంది. “ పిల్లలకు నాలుగైదు గంటలకోసారి డ్రాప్స్ (మందు) వేయకపోతే ఇబ్బంది పడతారు. మెరుగైన వైద్యానికి భర్త సహకరించడం లేదు. ఎంత ఆస్తి ఉన్నా.. పిల్లలకు పనికిరాకుండాపోతోంది. దీంతో వారు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. భర్త ఇంట్లో ఉన్న సమయంలో చికాకు, కోపంతో కసురుకుంటాడు. నా పరిస్థితి, పిల్లల పరిస్థితి రోజు రోజుకు దారుణంగా మారుతోంది “ అంటూ లేఖలో రాసింది.

## మోస్ట్ వాంటెడ్ గ్యాంగ్స్టర్ అమెరికాలో అరెస్ట్





మోస్ట్ వాంటెడ్ గ్యాంగ్స్టర్ అమెరికాలో అరెస్ట్. హర్దీప్ సింగ్ పంజాబ్‌లో అనేక ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడినిట్లు ఆరోపణలు ఉన్నాయి. అటు పంజాబ్ పోలీసులు ఇటు కేంద్ర నిఘా విభాగాలకు పెద్ద తలనొప్పిగా మారిన హ్యాపీ పాసియాగా పిలువబడే హర్దీప్ సింగ్ పై రూ. 5లక్షల రివార్డు ఉంది. అతని కోసం వెతుకుతున్న భారత భద్రతా సంస్థలకు ఇది ఒక ముఖ్యమైన పురోగతి. పాసియాను అరెస్ట్ చేసినట్లు ధృవీకరిస్తూ ఇమ్మిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అండ్ రిమూవల్ ఆపరేషన్స్ కస్టడీలో ఉన్న అతని ఫొటోలను రిలీజ్ చేశారు. హర్దీప్ సింగ్ అరెస్టును ధృవీకరిస్తూ అధికారిక ప్రకటన విడుదల చేసింది. భారత్ లోని పంజాబ్‌లో ఉగ్రవాద దాడులకు పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఉగ్రవాది హర్‌ప్రీత్ సింగ్‌ను సాక్రమెంటోలో అరెస్టు చేశాయి. పాసియాకు పాకిస్తాన్ ఐఎస్ఐ ,బబ్బర్ ఖల్సా ఇంటర్నేషనల్ (బికెఐ),హర్విందర్ సింగ్ రిండా నెట్‌వర్క్ వంటి ఉగ్రవాద సంస్థలతో సంబంధాలు ఉన్నాయని అనుమానిస్తున్నారు. పంజాబ్‌లో అనేక దాడులకు ప్లాన్ అమలు చేయడంలో పాసియా కీలక పాత్ర పోషించాడని నిఘా సంస్థలు ఆరోపించాయి. జనవరి 2025లో అమృత్సర్‌లోని గుమ్టాలా పోలీస్ పోస్ట్ సమీపంలో జరిగిన పేలుడు కేసులో కీలక నిందితుడిగా ఉన్నారు. ఆ పేలుడులో ఒక సీనియర్ అధికారి వెహికల్స్ పేలిపోయింది. ఆ దాడికి బాధ్యత వహిస్తూ పాసియా మరిన్ని బెదిరింపులు, తన కుటుంబంపై పోలీసు చర్యలకు ప్రతీకారం తీర్చుకుంటానని ప్రతిజ్ఞ చేశాడు. అమెరికాలో అక్రమంగా చొరబడి ఉంటున్నారని సమాచారంతో అరెస్ట్ చేసింది.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## బీఆర్ఎస్ రజతోత్సవ సభపై ప్రత్యేక దృష్టి




హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో ఈ నెల 27న నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు హాజరయ్యే మహిళల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని వరంగల్ జిల్లా నేతలకు ఆ పార్టీ చీఫ్ కేసీఆర్ సూచించారు. సభ విజయవంతంలో మహిళల భాగస్వామ్యం ఎంతో అవసరమన్నారు. సభ ఏర్పాట్లపై ఉమ్మడి వరంగల్ జిల్లా నేతలతో శుక్రవారం ఎర్రవల్లి ఫామ్ హౌస్?లో కేసీఆర్ సమావేశమయ్యారు. సభ నిర్వహణకు అనుసరించాల్సిన వ్యూహాలు, కార్యాచరణపై సూచనలు చేశారు. సమావేశంలో ఎమ్మెల్సీ కవితతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లా నేతలు ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ విప్ దాస్యం వినయ్ భాస్కర్, మాజీ ఎమ్మెల్యేలు, పార్టీ నేతలు పాల్గొన్నారు.



## భక్తజనసంద్రంగా మారిన వేములవాడ రాజన్నసన్నిధి...



**వేములవాడ ఏప్రిల్ 18 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)**
దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దేవాలయంలో శుక్రవారం భక్తుల రద్దీ నెలకొంది. వేకువజామునే భక్తులు ధర్మగుండం పుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరించి స్వామివారిని దర్శించుకోవడానికి క్యూలైన్లలో బారులు తీరారు. స్వామివారిని దర్శించుకుని రాజన్నకు ప్రీతిపాత్రమైన కోడెమొక్కులను సమర్పించారు. రాజన్న దర్శనానికి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

## వడగళ్ల వానతో నష్టపోయిన పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారులు



**చిన్న శంకరంపేట (మన వార్తా ప్రతినిధి నరేందర్) ఏప్రిల్ 17**
చిన్న శంకరం మండలంలో పలు గ్రామాల్లో వడగళ్ల వానకు నష్టపోయిన వరి పంట పొలాలను చిన్న శంకరంపేట మండల వ్యవసాయ అధికారి లక్ష్మీ ప్రవీణ్ సందర్శించారు రైతుల తో మాట్లాడి వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు మండలంలోని శాలిపేట గ్రామంలో పంట పొలాలను పరిశీలించిన ఆయన పంట నష్ట వివరాలను ఉన్నతాధికారులకు పంపించడం జరుగుతుందని అన్నారు, మండలంలో 120 మంది రైతులకు సంబంధించిన 70 ఎకరాలలో వరి పంట నష్టం జరిగినట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి లక్ష్మీ ప్రవీణ్ తో పాటు వ్యవసాయ విస్తీర్ణ అధికారి శేఖర్ వివిధ గ్రామాల రైతుల పాల్గొన్నారు

## 21 రోజులపాటు హనుమాన్ చాలీసా పారాయణం



**మన వార్త. ఏప్రిల్ 18 (మల్యాల ప్రతినిధి. కుందారపు రమేష్ )**
మల్యాల కేంద్రం శ్రీ మఠమాంజనేయ స్వామి సంస్థానంలో హనుమాన్ చాలీసా పారాయణం శుక్రవారం ప్రారంభించారు. ఈనెల 18 నుండి వచ్చే నెల 9 వరకు అనగా 21 రోజులపాటు ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ప్రతిరోజు ఉదయం 10:00 గంటల నుంచి 11 సార్లు హనుమాన్ చాలీసా పారాయణాన్ని పటించనున్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించనున్నారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి మిట్టపల్లి లక్ష్మీనారాయణ, గుండేటి మోహన్, సిరికొండ మల్లేశ%శీ%, అభిరామ్, దీక్ష స్వాములు, భక్తులు,మాతలు తదితరుల పాల్గొన్నారు.

## వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**మన వార్త. ఏప్రిల్ 18 (మల్యాల ప్రతినిధి. కుందారపు రమేష్ )**
మల్యాల మండలం ముత్యంపేట, సర్వాపూర్, బల్వంతాపూర్ గ్రామాల్లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్, పి.ఎ.సి.ఎస్ చైర్మన్ ముత్యాల రామలింగారెడ్డి కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులు తమ ధన్యాన్ని కొనుగోలు కేంద్రాలోనే విక్రయించాలని వారు కోరారు. కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు, పాక్స్ సంఘ డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్యాలయం ముందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ 18 (మన వార్తా ప్రతినిధి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలం మంగపేట గ్రామ సిపిఎం పార్టీ శాఖ ఆధ్వర్యంలో మంగపేట గ్రామపంచాయతీ వరకు ర్యాలీగా వెళ్లి ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి సుజాతనగర్ సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వీర్ల రమేష్ ప్రసంగిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు గడుస్తున్న ఎన్నికల సమయంలో ఇచ్చినటువంటి హామీలు ముఖ్యంగా ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఇందిరమ్మ ఇండ్లు కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఎదురుచూస్తూ ఉన్నారు. అలాగే మహిళలకు 2500 ఇచ్చేటటువంటి మహాలక్ష్మి పథకం ఊసే ఎత్తడం లేదు. దేశంలో తెలంగాణ ప్రభుత్వం మాత్రమే సన్న బియ్యం ఉచితంగా ఇస్తుందని గొప్పలు చెప్పుకునే ప్రభుత్వం అర్హులైన వారికి రేషన్ కార్డులు జారీ చేయడం లేదు. కూలి బందుగా భావిస్తున్న ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇప్పటివరకు అమలు చేయడం లేదని, ఆరు గ్యారెంటీ ల విషయంలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్న చందంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు సిగ్గు సిగ్గు. మంగపేట గ్రామంలో ఉన్నటువంటి సమస్యలు, స్మశాన వాటిక వరకు రోడ్డు నిర్మాణం చేయాలి ,అలాగే కాలనీలో తీవ్రంగా ఉన్నటువంటి మంచినీటి సమస్యను పరిష్కరించాలని, మంగపేట నుంచి లక్ష్మీదేవి పల్లికి పోయే రహదారి గుంతలుగా ఉన్న వాటిని మరమ్మతులు చేయించాలి వంటి పలు సమస్యల పరిష్కారం కొరకు గ్రామపంచాయతీ కార్యదర్శి గారికి వినతి పత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులుకాత్రాల తిరుపతిరావు, మండల కమిటీ సభ్యుడు గుగులోత్ జగన్, సిపిఎం సీనియర్ నాయకులు కొమరా రెడ్డి, శాఖ కార్యదర్శి భూక్య హత్తి రామ్ మరియు గ్రామస్తులు బోడ శ్రీనివాస్, చందు, మంగ్య, సోనీ, మంగి, రవి తదితరులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ రాజశేఖర్ కు డాక్టరేట్ యువ ఫౌండేషన్ ద్వారా చేస్తున్న సేవలకు దక్కిన అరుదైన గౌరవం




**వేములవాడ ఏప్రిల్ 18 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)**
రాజన్న సిరిసిల్ల జిల్లా కి చెందిన కానిస్టేబుల్ రాజశేఖర్ యువతకి స్ఫూర్తి గా నిలుస్తూ యువతను పోలీస్, దేశ భద్రత దళాలోకి వెళ్లే విధంగా ఉచిత శిక్షణ ఇస్తూ యువత ను సమాజ సేవలో భాగస్వామ్యం చేస్తున్నందుకు ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ-న్యూ ఢిల్లీ, ఇంటర్నేషనల్ అక్రిడిటేషన్ ఆర్గనైజేషన్ అమెరికా వారు గౌరవ డాక్టరేట్ ని అందించి అభినందించారు. పోలీస్ ఉద్యోగ బాధ్యత లు నిర్వహిస్తూ దొరికిన కొద్ది సమయాన్ని యువత కోసం వినియోగిస్తూ వేములవాడ పట్టణ కేంద్రం గా గత 8 సంవత్సరాలనుండి యువతీ, యువకుల కు పోలీస్, ఆర్మీ, స్టాఫ్ సెలక్షన్ కమిషన్ కి సంబందించిన ఉద్యోగాల కోసం ఉచితంగా శిక్షణ ని ఇస్తూ యువత ని వివిధ సేవా కార్యక్రమాలలో వాలంటీర్లు గా సేవలు అందించే విధంగా వారిని ప్రోత్సహిస్తూ, రక్త దానం వైపు యువత కి అవగాహన కల్పిస్తూ, రక్త దాన శిబిరాలు నిర్వహిస్తూ రక్త కొరత లేని సమాజం కోసం కృషి చేస్తూ, ఇప్పటి వరకు 35 సార్లు రక్త దానం చేసి యువత కు మార్గదర్శి గా నిలుస్తూ మరియు ఇప్పటి వరకు 50 మంది యువతని ప్రభుత్వ ఉద్యోగాలు పొందే విధంగా శిక్షణ ఇవ్వటం, కరోనా సమయం లో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అందులో యువత ని భాగస్వామ్యం చేస్తూ యువత కి ఆదర్శం గా నిలిచిన కానిస్టేబుల్ రాజశేఖర్ కు హైదరాబాద్ లోని శ్రీ పొట్టి శ్రీ రాములు తెలుగు యూనివర్సిటీ లో ప్రతిష్టాత్మక డాక్టరేట్ ని అందించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ తాను చేస్తున్న సేవ ని గుర్తించి డాక్టరేట్ ని అందించిన ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ వారికి చైర్మన్ డా. ఆకుల రమేష్ కు కృతజ్ఞతలు తెలియజేశారు, యువత కి తన వంతుగా సేవ చేస్తూ వారిని సమాజ సేవ లో భాగస్వామ్యం చేస్తూ భవిష్యత్తు లో యువత కూడా సమాజ సేవ చేసే విధంగా వారిని తీర్చి దిద్దుతూ, చెడు వ్యాసనాలకు గురి కాకుండా మంచి మార్గం లో నడిపిస్తూ వారిని ఉన్నత లక్ష్యాల వైపు నడిపిస్తూ సమాజం లో తన వంతు బాధ్యత ని నిర్వహించడం తనకి తృప్తి ని ఇస్తుంది అని తెలిపారు. తనకి సహకారం అందిస్తున్న పోలీస్ ఉన్నత అధికారులకు, యువ ఫౌండేషన్ అభ్యర్థులకు మరియు శ్రేయోభిలాషులకు ఈ డాక్టరేట్ ని అంకితం ఇవ్వటం జరుగుతుంది అని తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసుకోవాలి..



**-కలెక్టర్ సందీప్ కుమార్.**
**-వీర్నపల్లి మండలంలో స్వశక్తి భవన నిర్మాణానికి భూమి పూజ...**
**-పీ హెచ్ సీ, కేజీబీవీలో ఆకస్మిక తనిఖీ...**

**వేములవాడ , ఏప్రిల్ 18 (మన వార్త ప్రతినిధి నందు రావు)**
ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకంలో అలాట్మెంట్ పత్రాలను పొందిన వారు త్వరితగతిన నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు. వీర్నపల్లి మండలంలో కలెక్టర్ శుక్రవారం పర్యటించారు. ముందుగా వీర్నపల్లిలో రూ. 40 లక్షల నిధులతో స్వశక్తి భవన నిర్మాణానికి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అధికారులతో కలిసి భూమి పూజ చేశారు. పనులు నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పరిశీలన,అనంతరం కలెక్టర్ లాల్ సింగ్ తండాలో ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా గ్రౌండింగ్ పూర్తయి పనులు మొదలుపెట్టిన వారి నిర్మాణాలను పరిశీలించారు. అలాట్మెంట్ ఆర్డర్ పొందిన వారందరూ త్వరితగతిన నిర్మాణ పనులను పూర్తి చేసుకోవాలని ప్రభుత్వం 4 విడుతల్లో అందించే రూ ఐదు లక్షల ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం నిర్మాణాలను చేసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు మొత్తం 107 ఇండ్లకు అలాట్మెంట్ ఇవ్వగా, ఇప్పటిదాకా 20 గ్రౌండింగ్ పూర్తయ్యాయని అధికారులు తెలిపారు. భోజనాలు ఎలా ఉన్నాయి, ఈ సందర్భంగా కలెక్టర్ కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా వంటగదిలో సరుకులు, కూరగాయల నాణ్యతను పరిశీలించారు అనంతరం విద్యార్థులతో మాట్లాడారు. మెనూ ప్రకారం భోజనాలు పెడుతున్నారా నాణ్యత ఎలా ఉంది తదితరు అంశాలపై ఆరా తీశారు. పీహెచ్సీలో తనిఖీ, మండల కేంద్రంలోని పీహెచ్సీలో కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓపీ రిజిస్టర్, సిబ్బంది రిజిస్టర్ లను పరిశీలించారు. అనంతరం వ్యాక్సిన్ ల గడువు తేదిని తనిఖీ చేశారు. ప్రభుత్వ వైద్య సేవలపై అందరికీ అవగాహన కల్పించాలని, సర్కార్ దవాఖానాల్లోనే ప్రసవాలు చేసుకునేలా గర్భిణులకు అవగాహన కల్పించాలని వైద్యులకు సూచించారు. కార్యక్రమంలో హౌసింగ్ పీడీ శంకర్, డిఆర్డిఓ శేషాద్రి, మండల ప్రత్యేక అధికారి, జిల్లా క్రీడల యువజన శాఖ అధికారి రాందాస్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, ప్రజా ప్రతినిధులు కే కే మహేందర్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాముల నాయక్, సెస్ డైరెక్టర్ మల్లేష్ యాదవ్, తహసిల్దార్ మక్తర్ పాషా, ఎంపీడీఓ అబ్దుల్ వాజిద్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రలను ప్రారంభించిన చైర్మన్ సత్యనారాయణ



**చిన్న శంకరంపేట( మన వార్త ప్రతినిధి నరేందర్)ఏప్రిల్ 17**
చిన్న శంకరంపేట మండలం చందంపేట సొసైటీ పరిధిలోని సూరారం, బాగీర్తిపల్లి గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సొసైటీ చైర్మన్ చింతల సత్యనారాయణ ప్రారంభించారు, అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించుకోవాలని ఆయన రైతులకు సూచించారు, ఏ గ్రేడ్ రకానికి 2320, బి గ్రేడ్ రకానికి 2300 రూపాయలు, క్వింటాలకు చెల్లించడం జరుగుతుందని తెలిపారు,ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ సత్యనారాయణ, సొసైటీ సెక్రెటరీ పాషా, మాజీ ఉపసర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, రాయదుబ్బయ్య, మల్లారెడ్డి, పవన్ గౌడ్, యాదగిరి, అంతయ్య, సిద్ధిరాములు తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరుకాపు కులస్తులకు ఉచిత మెగా వైద్య శిబిరం




**మన వార్త. ఏప్రిల్ 18 (మల్యాల ప్రతినిధి. కుందారపు రమేష్)**
కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో శుక్రవారం మల్యాల మండలం బల్వంతాపూర్ గ్రామము మున్నూరు కాపు కులస్తులకు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 120 మందికి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ పూజిత్ వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి షుగర్, బీపీ, 2డి ఎకో పరీక్షలు చేపట్టి రోగనిర్ధారణ చేశారు. ఈ సందర్భంగా మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడుతూ... మున్నూరు కాపు కులస్తుల తో పాటు, గ్రామ ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతోనే ఈ ఉచిత మెగా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మెడికవర్ ఆసుపత్రిలో 24 గంటల పాటు అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ సేవలు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. ఈ శిబిరంలో మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు పెంట సుధాకర్, ఉపాధ్యక్షులు అన్నాడు మల్లేశం, రాజేందర్, హరీష్, మల్లేశం, ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, దాసరి చంద్రశేఖర్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

# మోటార్ సైకిల్ దొంగలను పట్టుకున్న పోలీసులు



**జహీరాబాద్, ఏప్రిల్ 18 (మన వార్తా):** వాహనాలను తనిఖీ చేస్తూ మోటార్ సైకిల్ దొంగలను పట్టుకున్నట్లు జహీరాబాద్ డిఎస్పీ కె రామ్మోహన్ రెడ్డి మీడియా కు తెలిపారు. డిఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం విధి నిర్వహణలో భాగంగా ఈ నెల 18 ఉదయం 9 గంటలకు జహీరాబాద్ ఆర్టీసి బస్టాండ్ ముందు జహీరాబాద్ పట్టణ ఎస్ఐ తన సిబ్బందితో వాహనాలు తనిఖీ చేస్తుండగా, ఇద్దరు వ్యక్తులు పల్సర్ మోటార్ సైకిల్ నంబర్ టిఎస్ 15 ఈటి 3826 పై, యాక్టివా 5%+% మోటార్ సైకిల్ టిఎస్ 12 ఈకె 2859 పై జహీరాబాద్ నుండి హైదరాబాద్ కు వెళుతుండగా ఆపి విచారించారు. మహమ్మద్ అల్తాఫ్ హుస్సేన్ గత సంవత్సరం నుండి మోటార్ సైకిళ్ళు దొంగతనం చేస్తున్నాడని, అడ్డు పడితే కమ్మ కత్తి, చాకు తో తిరగవడేవారని అన్నారు. జహీరాబాద్, సదాశివపేట్, సంగారెడ్డి, హైదరాబాద్ పట్టణములలో మోటార్ సైకిళ్ళు దొంగతనాలు చేశారన్నారు. జహీరాబాద్ డిఎస్పీ కె రామ్మోహన్ రెడ్డి, సిఐ యస్ శివలింగం, పట్టణ ఎస్ఐ యం కాశీనాథ్ లు సిసి కెమెరాల ద్వారా, వాహనాల తనిఖీ చేస్తూ దొంగలను పట్టుకున్నారు. వారి వద్ద నుండి 8 మోటార్ సైకిల్ లు, కమ్మకత్తి, చాకు స్వాదీన పర్చుకున్నారు. దొంగలను పట్టుకోవడానికి కృషి చేసిన ఐడి పార్టీ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ నర్సిములు, కానిస్టేబుళ్లు సంజీవ్ రావు, ఓందేవ్, అస్లామ్, ఆనంద్ లను జహీరాబాద్ డియస్పి అభినందించినారు.

# ఎడ్యుకేషన్ హబ్ లో తొలగిన త్రాగునీటి సమస్య



**-మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి చొరవతో పరిష్కారం..**
**-ప్రభుత్వ నిధులతో రెండు బోర్ల తవ్వకం...**
**-పుష్కలంగా నీరు పడటం పట్ల విద్యార్థుల హర్షం..**

**గజ్వేల్ ఏప్రిల్ 18 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**
గజ్వేల్ ఎడ్యుకేషన్ హబ్ లో గత కొన్ని నెలలుగా నెలకొన్న త్రాగునీటి సమస్యకు పరిష్కారం లభించింది. గత రెండేళ్లుగా ఎడ్యుకేషన్ హబ్ లో విద్య నభ్యసిస్తున్న విద్యార్థులు తాము ఎదుర్కొంటున్న నీటి సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తెచ్చినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. కోట్లాది రూపాయలు వెచ్చించి ఏర్పాటు చేసిన బాలికల విద్యాసౌదంలో వివిధ కళాశాలలు, వసతి గృహాలు కొనసాగుతుండగా, నీటి సమస్య తీవ్ర రూపం దాల్చగా స్పందించే వారు కరువయ్యారు. ఈ క్రమంలో విద్యార్థులు, ఎడ్యుకేషన్ హబ్ యాజమాన్యం తాము ఎదుర్కొంటున్న నీటి సమస్యను మూడు రోజుల క్రితం మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి దృష్టికి తెచ్చారు. దీంతో వెంటనే స్పందించిన ఆయన శుక్రవారం బాలికల ఎడ్యుకేషన్ హబ్ ప్రాంతంలో రెండు బోర్లు వేయించారు. ఈ క్రమంలో బోర్ల నుండి పుష్కలంగా నీరు రావడంతో విద్యార్థులు, ఎడ్యుకేషన్ హబ్ యాజమాన్యం హర్షం వ్యక్తం చేస్తూ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కరుణాకర్ రెడ్డి, నర్సింహారెడ్డి, డాక్టర్ వహీద్, యాదగిరి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్ష కార్యదర్శులు మొనగారి రాజు, రాములు గౌడ్, నేతలు సమీర్, సుఖేందర్ రెడ్డి, రేగొండ గౌడ్, లక్ష్మారెడ్డి, గుంటూకు శ్రీనివాస్, శివారెడ్డి, జహీర్, శ్రీనివాస్ రెడ్డి, అస్గర్, రమేష్ గౌడ్, గాడిపల్లి శ్రీనివాస్, సురేష్, నేత నాగరాజు, అజహర్, దప్పు గణేష్, చెప్యాల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ విద్యాధరీ క్షేత్రంలో మూలా నక్షత్ర విశేష పూజలు



**గజ్వేల్ ఏప్రిల్ 18 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**
ప్రసిద్ధ వర్గల్ శ్రీ విద్యాధరి క్షేత్రంలో శుక్రవారం మూలా నక్షత్ర విశేష పూజలు వైభవంగా జరిగాయి. ఆలయ వ్యవస్థాపక చైర్మన్ బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి నేతృత్వంలో అమ్మవారికి విశేష పంచామృతాభిషేకం, చండీ హెూమం, అలంకరణ, ప్రత్యేక పూజలు, లక్ష పుష్పార్చన తదితర కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్షేత్రానికి తరలివచ్చిన భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలతో పాటు మహాప్రసాదం అందజేయగా, భక్తులు అమ్మవారిని దర్శించుకుని తవ చిన్నారులకు అక్షర స్వీకారాలు చేయించారు.

# త్వరలో సూది లేని ఇంజెక్షన్..



**యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ / 18 / మన వార్త జిల్లా ప్రతినిధి**
త్వరలోనే సూదిలేని ఇంజెక్షన్ ను అందుబాటులోకి తీసుకొస్తామని 'ఇంటెగ్రి మెడికల్' సంస్థ ప్రకటించింది. "ఎన్-ఫిన్" పేరిట సూది రహిత ఇంజెక్షన్లను అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. ఈ పరికరం మందును అధిక వేగంతో చర్మం పై ఉండే రంధ్రాల్లోకి జొప్పిస్తుంది. దాంతో ఎలాంటి నొప్పి లేకుండా కండరాల్లోకి ఔషధం వెళ్తుంది. దీనిని దేశంలో వెయ్యి మంది వైద్యులు ప్రయోగాత్మకంగా వినియోగిస్తున్నారు..అని ఇంటెగ్రి మెడికల్ సంస్థ యజమాన్యం తెలిపింది.

# సీసీ కెమెరాలను ప్రారంభించిన ఎస్ఐ కాశీనాథ్



**జహీరాబాద్, ఏప్రిల్ 18 (మన వార్తా):** జహీరాబాద్ పట్టణం శాంతినగర్ హనుమాన్ మందిరంలో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను జహీరాబాద్ పట్టణ ఎస్ఐ కాశీనాథ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మందిరం ప్రాంతంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం అభినందనీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు అధ్యక్షులు వెంకట సాగర్, ఉపాధ్యక్షుడు కృష్ణ చారి, శ్రీశైలం ఆచారి, మాధవరెడ్డి, మఠం విశ్వనాథ్, జగదీశ్వర్, ధన్నారం మాణిక్, అప్పం శ్రవణ్, సంతోష్, భరత్ ఓజ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ యే కాంగ్రెస్ లక్ష్యం..




**నార్సింగి(మన వార్తా ప్రతినిధి నరేందర్) ఏప్రిల్ 17**
రాజ్యాంగ పరిరక్షణ యే కాంగ్రెస్ లక్ష్యమని నార్సంగి మండల ఇంచార్జి జూకంటి రాజా గౌడ్ పేర్కొన్నారు.జై బాబు జై భీమ్ జై సమ్విధాన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్రలో భాగంగా నార్సింగ్ మండల్ భీమ్రావుపల్లిలో నార్సంగి మండల ఇంచార్జి జూకంటి రాజా గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో వాడవాడ ఇంటింటికి తిరుగుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం యొక్క ఆవశ్యకతను వివరిస్తూ రాజ్యాంగ పరిరక్షణకై అందరూ పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వినోద్ గ్రామ అధ్యక్షులు కుమార్, రాములు ఉపాధ్యక్షులు మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎన్నం రాజేందర్ రెడ్డి, మాజీ టెలికాంబోర్డు మెంబర్ రాజేష్, జిల్లా జిల్లా ఎస్సీ అధ్యక్షులు గోవర్ధన్ మైనారిటీ నాయకులునదీమ్ మహిళా కాంగ్రెస్ నాయకురాలు కుర్మ లక్ష్మి మరియు గ్రామ యువత గ్రామస్తులు పాల్గొన్నారు.

# స్వర్ణగిరి శ్రీ పద్మావతి అమ్మవారికి కుంకుమార్చన



**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 18 / మన వార్త జిల్లా ప్రతినిధి**
యాదాద్రి తిరుమల శ్రీ స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో శుక్రవారం రోజు ఉదయం సుప్రభాతం సేవతో మొదలుకొని రాత్రి ఏకాంత సేవ వరకు పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలిపారు. ఉదయం 10:30 లకు విశ్వేశ్వరుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నిత్య కళ్యాణ మహెూత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో మంగళ ధ్వనుల మధ్య ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు దివ్య కరములచే అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీవారి కల్యాణ మహెూత్సవాన్ని తిలకిస్తూ దివ్యానుభూతిని పొందారు.అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు 3600 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈరోజు సాయంత్రం 6: 30 నిమిషాలకు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో ఊరేగిస్తూ తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమివ్వగా అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామి వారిని మహా మంగళ హారతులను సమర్పించారు..అనంతరం భక్తులు శ్రీవారినీ నయనానందకరంగా దర్శించుకుని ఆనంద పరవశులైనారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో సకలైశ్వర్య ప్రధాయిని అయిన శ్రీ పద్మావతి అమ్మవారికి అష్టోత్తర శతనామాలతో , విశేష కుంకుమార్చన సేవను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈరోజు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలిపారు.

# సుజాతనగర్ మండలం మంగపేట గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేయడం జరిగింది




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ 18( మనవార్త ప్రతినిధి)**
సుజాతనగర్ మండలం మంగపేట గ్రామ సిపిఎం పార్టీ శాఖ ఆధ్వర్యంలో మంగపేట గ్రామపంచాయతీ వరకు ర్యాలీగా వెళ్లి ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి సుజాతనగర్ సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వీర్ల రమేష్ ప్రసంగిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు గడుస్తున్న ఎన్నికల సమయంలో ఇచ్చినటువంటి హామీలు ముఖ్యంగా ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఇందిరమ్మ ఇండ్లు కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఎదురుచూస్తూ ఉన్నారు. అలాగే మహిళలకు 2500 ఇచ్చేటటువంటి మహాలక్ష్మి పథకం ఊసే ఎత్తడం లేదు. దేశంలో తెలంగాణ ప్రభుత్వం మాత్రమే సన్న బియ్యం ఉచితంగా ఇస్తుందని గొప్పలు చెప్పుకునే ప్రభుత్వం అర్హులైన వారికి రేషన్ కార్డులు జారీ చేయడం లేదు. కూలి బందుగా భావిస్తున్న ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇప్పటివరకు అమలు చేయడం లేదని, ఆరు గ్యారెంటీ ల విషయంలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్న చందంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు సిగ్గు సిగ్గు. మంగపేట గ్రామంలో ఉన్నటువంటి సమస్యలు, స్మశాన వాటిక వరకు రోడ్డు నిర్మాణం చేయాలి ,అలాగే కాలనీలో తీవ్రంగా ఉన్నటువంటి మంచినీటి సమస్యను పరిష్కరించాలని, మంగపేట నుంచి లక్ష్మీదేవి పల్లికి పోయే రహదారి గుంతలుగా ఉన్న వాటిని మరమ్మతులు చేయించాలి వంటి పలు సమస్యల పరిష్కారం కొరకు గ్రామపంచాయతీ కార్యదర్శి గారికి వినతి పత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులుకాట్రాల తిరుపతిరావు, మండల కమిటీ సభ్యుడు గుగులోత్ జగన్, సిపిఎం సీనియర్ నాయకులు కొమరా రెడ్డి, శాఖ కార్యదర్శి భూక్య హత్తి రామ్ మరియు గ్రామస్తులు బోడ శ్రీనివాస్, చందు, మంగ్య, సోనీ, మంగి, రవి తదితరులు పాల్గొన్నారు.

# పేదోనింట్లో సన్న బియ్యంతో వండిన భోజనం చేసిన ప్రభుత్వ విప్..

**-ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య...**
**-హాజరైన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి...**



**యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ / 18 / మన వార్త జిల్లా ప్రతినిధి**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలోని గుండె బాలనర్సయ్య నర్సమ్మ నిరుపేద కుటుంబంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యంతో వండిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య , జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి , నాయకులతో కలిసి శుక్రవారం రోజు భోజనం చేశారు. ఈ సందర్భంగా వారి ఇంట్లో భోజనం చేస్తూ సన్నబియ్యం పథకం తోపాటు ఇతర పథకాలు ఎలా ఉన్నాయో మహిళలను అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు పెద్దపీట వేస్తునట్లు తెలిపారు. ఈ సన్న బియ్యం తింటూ ప్రజలందరూ సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పేదోనింట్లో సన్న బియ్యంతో వండిన భోజనం చేసిన ప్రభుత్వ విప్..




**-ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య...**

**-హాజరైన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ / 18 / మన వార్త జిల్లా ప్రతినిధి** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలోని గుండె బాలనర్సయ్య నర్సమ్మ నిరుపేద కుటుంబంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యంతో వండిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య , జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి , నాయకులతో కలిసి శుక్రవారం రోజు భోజనం చేశారు. ఈ సందర్భంగా వారి ఇంట్లో భోజనం చేస్తూ సన్నబియ్యం పథకం తోపాటు ఇతర పథకాలు ఎలా ఉన్నాయో మహిళలను అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు పెద్దపీట వేస్తునట్లు తెలిపారు. ఈ సన్న బియ్యం తింటూ ప్రజలందరూ సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వాహన ప్రమాదంలో వ్యక్తి మృతి



**జహీరాబాద్, ఏప్రిల్ 18 (మన వార్తా):** ద్విచక్ర వాహన చోదకుడు చెట్టును ఢీ కొని మృతి చెందిన హద్నూర్ ఎస్ఐ చల్లా రాజశేఖర్ ఓ ప్రకటనలో తెలిపారు. ఎపి 11 ఎమ్ 1716 నంబరు గల ద్విచక్ర వాహనం గంగ్వార్ ఎక్స్ రోడ్ సమీపంలో అతివేగం, నిర్లక్ష్యంగా వాహనం నడపడం వల్ల చెట్టును ఢీకొట్టినట్లు పేర్కొన్నారు. దీని ఫలితంగా ద్విచక్ర వాహన చోదకుడు అక్కడికక్కడే మరణించాడన్నారు. మృతుడిని ఎవరైనా గుర్తు పట్టినట్లయితే 8712656769, 8712656732, 8712661850 ఫోన్ నంబర్లకు గానీ, న్యాల్కల్ మండలం హద్నూర్ పోలీసు స్టేషన్ ను గానీ సంప్రదించాలని కోరారు.

## నవ వధువు వివాహానికి ఆర్థిక సహాయం అందజేసిన చేయూత ఫౌండేషన్



**గజ్వేల్ ఏప్రిల్ 18 (మన వార్త ప్రతినిధి జీ మురళి)** నిరుపేదలకు సహాయం చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్న ఆర్థిక చేయూత ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో గజ్వేల్ పట్టణానికి చెందిన నిరుపేద యువతి వివాహానికి పది వేల రూపాయల ఆర్థిక సహాయం ఏ సీ ఎఫ్ సంస్థ వారు చేశారు. ఈ ఫౌండేషన్ నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతినెలా నిరుపేదలకు నిత్యవసర సరుకులు, పేద విద్యార్థులకు సహాయం, బట్టలు, ఆర్థిక సహాయం లాంటి ఎన్నో కార్యక్రమాలు నిర్వహింస్తున్నామని, ఎవరైనా కటిక నిరుపేదలు ఉంటే మా సంస్థ ప్రతినిధులకు తెలియజేస్తే ఏసీఎఫ్ నిర్వహకులు నేరుగా వారి వద్దకే వెళ్లి సహాయ సహకారాలు అందజేస్తామని తెలిపారు, మానవ సేవే మాధవ సేవ అని అన్నారు. కార్యక్రమంలో వాణి స్కూల్ మధు, వట్టిపల్లి రమేష్ , పొన్నాల కుమార్ , ఎల్లం రాజు, ఫౌండేషన్ సభ్యులు, అమ్మయి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన తహసిల్దార్ షేక్ కరీం



**నార్సింగి (మన వార్తా ప్రతినిధి నరేందర్) ఏప్రిల్ 17**

నార్సింగ్ మండలంలోని షేరి పల్లి, జప్తిశివునూరు గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక తహైసిల్దార్ కరీం, ఎంపీడీవో ఆనంద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రారంభించారు, అనంతరం వారు మాట్లాడుతూ రైతులు దళారులను మోసపోవద్దని, రైతులు పండించిన ప్రతి చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేయడం జరుగుతుందని, వారన్నారు, రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించుకోవాలని ఏ గ్రేడ్ రకానికి 2320, బి గ్రేడ్ రకానికి 2300, క్వింటాలకు చెల్లించడం జరుగుతుందని వారు అన్నారు, ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద ప్యాడీ క్లీనర్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, రైతులు తీసుకొచ్చిన వడ్లను ప్యాడీ క్లీనర్ లో పొల్లు తీసిన అనంతరమే తూకం చేయడం జరుగుతుందని తెలిపారు, ఈ కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ కరీం, ఎంపీడీవో ఆనంద్, ఎస్సై మొహీనుద్దీన్, చిన్న శంకరం మాజీ ఎంపీపీ అరుణ ప్రభాకర్, ఐకెపి ఎపిఎం అశోక్, సీసీ సుల్తానా, మాజీ టెలికం బోర్డు మెంబర్ అంచనూరు రాజేష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు గోవర్ధన్, తాళ్ల కృష్ణా గౌడ్, జప్తి సుమూర్ గ్రామ పార్టీ అధ్యక్షుడు చాంద్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ ప్రెస్ మీట్ లు పెట్టేది కేవలం, జోకర్ ముచ్చట్లు, ప్రభుత్వాన్ని నిందించడం కోసమే



**కల్వకుర్తి. ఏప్రిల్ 18. మన వార్త ప్రతినిధి.**

**-కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితి విజయ్ కుమార్ రెడ్డి..**

కేటీఆర్ నిన్నటి ప్రెస్ మీట్ కేవలం కాంగ్రెస్ పార్టీని మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని విమర్శించడం పనిగా పెట్టుకున్నాడు కానీ రాష్ట్ర ప్రయోజనాల కోసం మాత్రం కాదు.కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చమని మాకు చెబుతున్నారని అనడం అహంకారపు మాటలు కేటీఆర్ కు నిదర్శనం, ఇలా నువ్వు అహంకారపు మాటలు మాట్లాడినందుకే అసెంబ్లీ ఎలక్షన్లో ప్రజలు చిత్తుగా ఓడించారు, ఇలా నీ అహంకారపు మాటల వల్లనే మొన్నటి ఎమ్మెల్సీ ఎలక్షన్లో కనీసం అభ్యర్థులు లేక దిక్కులేని స్థితిలో ఉన్నారు మీరుఏప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని మీరు విమర్శిస్తున్నారు కదా, రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో పీసీసీ అధ్యక్ష బాధ్యతలు చేపట్టి పార్టీని గెలిపించి ముఖ్యమంత్రి అయ్యారు, నీకు దమ్ము, దైర్యం ఉంటే నువ్వు కూడా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్ష బాధ్యతలు చేపట్టి బిఆర్ఎస్ పార్టీని అధికారంలోకి తీసుకురానీ పనికిమాలిన మాటలు నీ అహంకారపు మాటల వల్లనే బిఆర్ఎస్ పార్టీ భూస్థాపితం అవుతుంది కచ్చితంగా,మీరు పదే పదే అధికారం మాదే అంటున్నారు కదా,కనీసం మీ పార్టీకి అభ్యర్థులు కూడా సరిగ్గా లేరు. అందుకే మొన్నటి ఎమ్మెల్సీ ఎలక్షన్లో పోటీ కూడా చేయలేదు.ప్రజాస్వామ్య దేశంలో ప్రజలు ఎన్నుకోబడిన ప్రభుత్వాన్నే కూలుస్తామంటూ మాట్లాడడం, ఎంత అహంకారమో ప్రజలు గమనిస్తున్నారు, ఓట్లు లేని సీట్లు లేని బిఆర్ఎస్ పార్టీ భూస్థాపితం కావడం ఖాయం, కనీసం ప్రజా తీర్పును కూడా గౌరవించడం నీకు చేతకాదు.

## పోచంపల్లిలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ పాదయాత్ర..



**-పాల్గొన్న భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ / 18 / మన వార్త జిల్లా ప్రతినిధి**

ఏఐసీసీ టీపీసీసీ ఆదేశాల మేరకు జై భీమ్ జై బాపు జై సంవిధాన్ పాదయాత్రను శుక్రవారం రోజు పోచంపల్లి పట్టణంలో చేపట్టిన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి. పోచంపల్లి వినోబా మందిర్ నుండి పాదయాత్రగా బయలుదేరి మహాత్మగాంధీ విగ్రహానికి , డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే ఈ కార్యక్రమం లక్ష్యమని , ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి రాహుల్ గాంధీ జై బాపు , జై భీమ్ , జై సంవిధాన్ నినాదానికి పిలుపునిచ్చినట్లు అనిల్ కుమార్ రెడ్డి అన్నారు.పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు. అమిత్ షా అంబేద్కర్ ను పార్లమెంట్ సాక్షిగా అవమానించారన్నారు. ప్రతి గ్రామ , మండల స్థాయిలో ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కార్యకర్తలను కోరారు. గాంధీ , అంబేద్కర్ ఆశయాలను సిద్ధాంతాలను దేశంలో అమలు చేయాల్సిన సమయం వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో పోచంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జలగం జన్మదిన వేడుకలు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ 18 మన వార్త ప్రతినిధి**

కొత్తగూడెం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు గా" శ్రీ జలగం వెంకట్రావు జన్మదిన సందర్భంగా జలగం అభిమానుల ఆధ్వర్యంలో సుజాతనగర్ మండల కేంద్రంలో కేక్ కట్ చేసి స్వీట్స్ %ం%మజ్జిగ పంపిణీ చేసి సంతోషం వ్యక్తం చేసిశు భాకాంక్షలు తెలియజేసిన సుజాతనగర్ మండలం జలగంయువసేన%ం%అభిమానులు చింతలపూడి జగన్ సయ్యద్ యాకూబ్ అలీ గూని వీరభద్రరావు దొంచరపు శ్రీనివాస్ సంగు రాజేష్ సుధాకర్ బానోతు వీరన్న భీమా సర్వేస్ చిరంజీవి ప్రదీప్ సతీష్ తో పాటు పిల్లలు పెద్దలతో పాటు సుజాతనగర్ మండలం జలగం అభిమానులు తదితరులు పాల్గొని జలగం జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడమైనది.

## భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే వేడుకలు-చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు



**కల్వకుర్తి, ఏప్రిల్ 18. మన వార్త ప్రతి.**

కల్వకుర్తి పట్టణంలోని వర్క్ వర్కాంటిన్ మెమోరియల్ చర్చ్ లో శుక్రవారం గుడ్ ఫ్రైడే వేడుకలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. క్రైస్తవులు క్రీస్తుమరణాన్నిస్మరించు కుంటూ 40 రోజులుగా ఉపవాస దీక్షలు శుక్రవారంతో ముగిశాయి. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం మూడు గంటల వరకు క్రీస్తు మరణాన్ని గుర్తు చేసుకుంటూ చర్చిలో ప్రత్యేక ప్రార్థన చేశారు. ఈ సందర్భంగా చర్చి పాస్టర్ రెవరెండ్ జేబీ రాజు మానవాళి కోసం యేసు ప్రభు చేసిన కృషి త్యాగాలను క్రైస్తవ సోదరి సోదరులకు వివరించారు. క్రీస్తు సిలువలో పలికిన ఏడు మాటలు క్రైస్తవ మార్గములో నడుస్తున్న వారికి ఎన్నో ఆధ్యాత్మికహా సత్యాలను నేర్పిస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ సత్యమార్గాన్ని అలవర్చుకోవాలన్నారు. తల్లిదండ్రుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. మనిషి చనిపోయేంత వరకు ఏసుప్రభు బోధనలను స్మరించుకుంటూ సమాజానికి ప్రజలకుఎలాఉపయోగకరంగా ఉండాలో తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ జోహార్న వైస్ చైర్మన్ స్టీవెన్ సన్, సెక్రటరీ రామస్వామి, జాయింట్ సెక్రటరీ, జగదీష్, ఇజ్రాయిల్, సురేష్ బాబు, ఇంజమూరి రాజు, ప్రేమ్, విజయ్ కుమార్, బొల్లె రాజు, యూత్ చైర్మన్ నేరటి రవి, సెక్రటరీ ఆనంద్, యూత్ వైస్ చైర్మన్, జ్యోతి ప్రసాద్, ఆనంద్ కుమార్, ఎంబిహా వార్కంటిన్ మెమోరియల్ చర్చ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ ను కలిసిన హసన్పర్తి మండల పార్టీ అధ్యక్షులు డా. బండి రజనీ కుమార్



**హసన్ పర్తి ఏప్రిల్ 18(మనవార్త ప్రతినిధి):**తెలంగాణ స్వరాష్ట్ర సాధకుడు, తొలి ముఖ్యమంత్రివర్యులు, బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ ని శుక్రవారం ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో మర్యాద పూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్న హసన్ పర్తి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు డా. బండి రజిని కుమార్. తాను 2001 లో పార్టీ ఆవిర్భావం తరువాత హసన్ పర్తి మండలం బైరాన్పల్లి గ్రామశాఖ అధ్యక్షుడిగా కేసిఆర్ సారథ్యంలో గులాబీ జెండాతో మొదలైన తన ప్రయాణం నేడు పార్టీ రజతోత్సవ వేళ హసన్ పర్తి మండల పార్టీ అధ్యక్షునిగా కేసిఆర్ నాయకత్వంలో ముందుకు సాగుతున్న నేపథ్యాన్ని కేసిఆర్ కి వివరించడం జరిగింది.పార్టీని నమ్ముకుని పనిచేస్తున్న వారికి తప్పకుండా గుర్తింపు ఉంటుందని కేసిఆర్ రజిని కుమార్ కి హమీ ఇచ్చారు.

## సైదాపూర్ మండల కేంద్రంలోని ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



**-సింగిల్ విండో చైర్మన్ కొత్త తిరుపతి రెడ్డి..**

**సైదాపూర్ ఏప్రిల్ 18(మన వార్త ప్రతినిధి రాజ్ కుమార్ కొరిమి)**

దళారుల చేతుల్లో రైతులు మోసపోవద్దని ప్రభుత్వం రైతుల కోసం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తుందని సింగిల్ విండో చైర్మన్ కొత్త తిరుపతి రెడ్డి తెలిపారు. శుక్రవారం సైదాపూర్ మండలంలోని కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి ఆయన మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని దళారులకు అమ్మకుండా కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలన్నారు.సన్నవడ్లకు రూ. 500 బోనస్ తీసుకోవాలని సూచించారు. అన్ని గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సి.సి ఐకేపీ పి. శారద మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకి వడ్లు తరలించాలని సూచించారు. కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ బొమ్మగాని రాజు %ూాజ%. బొమ్మగని మమత,%ూాజ% తాళ్ళ జ్యోతి మహిళ సంఘం అధ్యక్షురాలు అనగోని కవిత, మద్దెల పద్మ , కార్యదర్శి తీగలు పద్మవతి, జంపాల అంజలి, వంగ కవిత, అనగోని కవిత, రైతులు, పాల్గొన్నారు.

## ప్రమాదాలుజరుగుతున్నాయిప్రాణాలుపోతున్నాయిజి



**–హైదరాబాద్ నుండిశ్రీశైలంజాతీయరహదారినివిస్తరించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ని మెమోరండం ఇస్తున్న బిజెపి నాయకులు..**

**ఏప్రిల్ 18 మన వార్తా ప్రతినిధి**

హైదరాబాద్ నాంపల్లి బీజేపీ పార్టీ కార్యాలయంలో మంత్రివర్యులు జి కిషన్ రెడ్డి ని మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి మరియు ఆమనగల్ మాజీ జెడ్పిటిసి కండె ప్రసాద్ కేంద్ర మంత్రివర్యులు తో మాట్లాడుతూ హైదరాబాద్ నుండి శ్రీశైలం జాతీయ రహదారిని నాలుగు లైన్లు రహదారిగా విస్తరించాలని శ్రీశైలం హైవే చాలా రద్దీగా మారడంతో చాలా ప్రమాదాలు జరుగుతున్నాయి కనుక వెంటనే దృష్టిలో పెట్టుకొని హైదరాబాద్ నుండి శ్రీశైలం హైవేలో నాలుగు లైన్లుగా మార్చి ప్రమాదాలుజరగకుండా అరికట్టాలని కేంద్ర మంత్రి తో వినిపించడం జరిగింది.పలు అభివృద్ధి విషయాల గురించి చర్చించడం మరియు తదనంతరం రనున్న స్థానిక ఎన్నికలు మున్సిపాలిటీ ఎన్నికల గురించి ప్రత్యేకంగా చర్చించుకోవడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొని శ్రీశైలం జాతీయ రహదారిని వెంటనే నిర్మించాలని మంత్రి ని ప్రత్యేకంగా కోరడం జరిగింది.

## ప్రభుత్వ ఆసుపత్రిలోవైద్యుల నిర్లక్ష్యంతో పసిపాప మృతి



**–బాధ్యులైన వైద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి...**

**–బడే నాగ జ్యోతి మాజీ జడ్పీ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్...**

**–పర్యాటనలు కాదు... ప్రభుత్వ ఆసుపత్రులను మెరుగుపరచండి...**

**ములుగు ఏప్రిల్ 18 మనవార్త**

ములుగు మండలంలోని బండారుపల్లి గ్రామానికి చెందిన బిల్లా రవళి పురిటి నొప్పులతో నిన్న సాయంత్రం ములుగు ప్రభుత్వ ఆస్పత్రికి రాగా వైద్యురాలు డెలివరీ చేస్తామని చెప్పి, మరో వైద్యురాలు నార్మల్ డెలివరీ ట్రై చేస్తున్నామని చెప్పిగా ఈరోజు తెల్లవారుజామున డెలివరీ చేయగా పసిపాప మృతి చెందింది. కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు.ఈ విషయం తెలుసుకున్న మాజీ జెడ్పీ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ బడే నాగజ్యోతి ములుగు ప్రభుత్వ ఆసుపత్రిలో పసిపాప మృతి దేహాన్ని చూసి బాధ్యులైన వైద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని బడే నాగజ్యోతి అన్నారు. బాధ్యత కుటుంబానికి ఓదార్పు వారికి మనోధైర్యం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసిల పోరం అధ్యక్షుడు పోరిక విజయ్ రామ్ నాయక్, జిల్లా యూత్ అధ్యక్షులు కోగిల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ గుడికి విద్యుత్ సౌకర్యం ఏర్పాటు..



**ఇల్లంతకుంట ఏప్రిల్ 18 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు):**

ఇల్లంతకుంట మండల కేంద్రంలోని ఎల్లమ్మ గుడి వద్ద నిరంతర విద్యుత్ సౌకర్యం కోసం గాను కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ 3 లక్షల 80 వేలు మంజూరు చేయగా శుక్రవారం రోజున విద్యుత్తు పనులు పూర్తిస్థాయిలో పూర్తిచేసి ఎల్లమ్మ గుడికి విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేశారు.ఇల్లంతకుంట అర్బన్ ఫీడర్ నుండి విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేసి 24 గంటల విద్యుత్ కోసం గాను 25 కెవి సింగిల్ ఫేస్ డిస్ట్రిబ్యూటర్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కు గౌడ సంఘ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట సెస్ ఏఈ నగేష్ కుమార్,లైన్మెన్ అక్కెం ఎల్లయ్య,ఇల్లంతకుంట గౌడ సంఘం అధ్యక్షుడు కొయ్యడ రాజయ్య,ఉపాధ్యక్షుడు అంతటి రమేష్,కొయ్యడ భాస్కర్,ప్రధాన కార్యదర్శి బండారి శ్రీనివాస్,కోశాధికారి ముంజ భాస్కర్,సభ్యులు బండారి రాజు,అంతటి శ్రీనివాస్ ముంజ భూపతి,పంజాల సతీష్,శ్రీకాంత్,బండారి సత్తయ్య,అంతటి బాలయ్య,రాజయ్య కొయ్యడ లింగయ్య,తదితర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## వాహనాలు విస్తృతంగా తనిఖీలు



**గజ్వేల్ ఆగస్ట్ 18 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**సిద్దిపేట జిల్లా గజ్వేల్ రైల్వే బ్రిడ్జి, వద్ద సిద్దిపేట్ పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధ ఆదేశానుసారం మేరకు గజ్వేల్ సీఐ మురళీ ఆధ్వర్యంలో గజ్వేల్ ఎస్ఐ జగదీశ్వర్ ట్రాఫిక్ , పోలీసుల సిబ్బందితో కలిసి విస్తృతంగా వాహనాలు తనిఖీలు చేస్తూ డ్రైవింగ్ లైసెన్, ఇన్సూరెన్స్, ఆర్సి, హెల్మెట్ చెకింగ్ నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు వాహనదారులలో ప్రజలలో మార్పు వచ్చినప్పుడు మాత్రమే రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయని తెలిపారు. రోజురోజుకు వాహనాల రద్దీ పెరుగుతుందని దాన్ని దృష్టిలో ఉంచుకొని సేఫ్టీ సెక్యూరిటీగా డ్రైవింగ్ చేయాలని సూచించారు. రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. త్రిబుల్ రైడింగ్ పై ప్రతిరోజు నిర్వహిస్తామని తెలిపారు వాహన తనిఖీలు భాగంగా పాల్గొన్నవారు గజ్వేల్ ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్, సత్యనారాయణ,, సంతోష్, గణేష్, మహేష్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆపన్న హస్తం కోసం ఎదురుచూపు...



**ఇల్లంతకుంట ఏప్రిల్ 18 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రానికి చెందిన రాగులు సంతోష్ రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తి.చిన్నతనంలోనే తండ్రి చనిపోవడంతో కుటుంబ భారాన్ని మోసేందుకు చదువు మధ్యలో ఆపేసి వెల్డింగ్ షాపులో పని చేస్తూ కుటుంబాన్ని పోషించాడు.ప్రతిరోజు ఇల్లంతకుంట నుండి బావుపేటకు వెళుతూ అక్కడే వెల్డింగ్ షాపులో పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు.ఒకరోజు పని చేస్తున్న క్రమంలో విధివక్రించి గ్యాస్ సిలిండర్ పేలడంతో ఒళ్ళంతా ఒకపక్క కాలిపోయి గాయాలు కాగా ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఆయనను కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి అక్కడి నుండి మెరుగైన వైద్యం కోసం సూర్య నర్సింగ్ హోమ్ కు తరలించగా వైద్య ఖర్చుల నిమిత్తం డబ్బులు ఎక్కువ అవడంతో ఏమి చేయాలో దిక్కుతోచని స్థితిలో ఇంటికి తీసుకువచ్చారు.ఆయన భార్య మాట్లాడుతూ తమ కూతురు చిన్నదని తన భర్త వైద్య ఖర్చుల నిమిత్తం(ప్లాస్టిక్ సర్జరీ) 10 లక్షల రూపాయలు అవుతుందని డాక్టర్లు చెప్పారని తన భర్తను రక్షించుకునేందుకు ఆర్థిక సహాయం చేయాలని వేడుకుంటుంది.(ఫోన్ పే గూగుల్ పే).రాగులు సంతోష్ 9642179687.

## పేదవాడి కన్నీటిని తుడవటానికి తీసుకొచ్చిన చట్టమే భూభారతి



**–పార్ట్– బి లో ఏడు లక్షలు ఎకరాలకు పరిష్కారం చూపిస్తాం...**

**–అబాదీ ఇళ్లకు కూడా డాక్యుమెంట్లు...**

**–త్వరలో భూభారతి టోల్ఫ్రీ నెంబర్...**

**ములుగు ఏప్రిల్ 18 మనవార్త**

గత ప్రభుత్వం కుట్ర పూరితంగా పార్ట్ –బి లో పెట్టిన 18 లక్షల ఎకరాలలో ఆరు నుంచి ఏడు లక్షల వరకు వ్యవసాయ భూములు ఉన్నాయని ఈ భూములకు ఈ భూభారతి చట్టంతో పరిష్కారం చూపిస్తామని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.శుక్రవారం ములుగు జిల్లా వెంకటాపూర్ మండల కేంద్రంలో అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క , మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్, ప్రిన్సిపాల్ సెక్రటరీ ఫైనాన్స్ రామకృష్ణ రావు, భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, వర్ధన్నపేట శాసన సభ్యులు నాగరాజు, ప్రిన్సిపాల్ సెక్రటరీ సి సిఎల్ ఏ రెవిన్యూ బుద్ధ ప్రకాష్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. లతో భూభారతి పైలెట్ ప్రాజెక్టును ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పేదల కన్నీటిని తీర్చేందుకే భూభారతి చట్టాన్ని తీసుకొచ్చాం అన్నారు. ఎన్నికలకు ముందు ధరణిని బంగాళాఖాతంలో వేస్తామని మేము ఇచ్చిన హామీని ప్రజలు విశ్వసించి ప్రజలు ఇందిరమ్మ రాజ్యాన్ని తెచ్చుకున్నారు.ఇందిరమ్మ రాజ్యంలో భూ సమస్యలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యంగా పనిచేస్తాం అన్నారు. ప్రజలను ఇబ్బంది పెట్టకుండా రైతులకు సేవలు అందిస్తాం అన్నారు. రైతులు తమ భూ సమస్యల పరిష్కారం కోసం ఇప్పటికే చెప్పులు అరిగేలా అధికారుల చుట్టూ రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరగారని ఇప్పుడు ఇంకా ఆ అవసరం రైతులకు లేదని అధికారులే రైతుల వద్దకు వచ్చి వారి భూ సమస్యలను పరిష్కరిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమములో ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, రెవిన్యూ సదస్సుల ప్రత్యేక అధికారి కిరణ్ ప్రకాష్,ఆర్ డి ఓ వెంకటేష్, జిల్లా అధికారులు, మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు, సాస్కృతిక కళాకారులు, రైతులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



**– రైతులకు ఎమ్మెల్యే కవ్వంపల్లి పిలుపు...**

**శంకరపట్నం:ఎప్రిల్18 (మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

ప్రభుత్వపరంగా ఏర్పాటు చేస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కోరారు. శుక్రవారం శంకరపట్నం మండలంలోని తాడికల్,కరీంపేట్,కొత్తగట్టు, లింగాపూర్,మెట్పల్లి,ఆముదాలపల్లి,మొలంగూర్ గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ.. కష్టపడి పండించిన పంటను దళారులను నమ్మి,అమ్మి మోసపోవద్దని కోరారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయిస్తే మద్దతు ధర లభిస్తుందన్నారు.కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, గన్ని సంచుల కొరత సమస్య తలెత్తకుండా అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు.సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమాల్లో టీపీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, శంకరపట్నం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపగోని బస్వయ్య గౌడ్,వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపెల్లి తిరుపతి,జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి గౌడ్,జిల్లా కార్యదర్శి బండారి తిరుపతి,కొత్తగట్టు ఆలయ చైర్మన్ ఉప్పుగళ్ల మల్లారెడ్డి,అసెంబ్లీ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఎండి షారుక్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆడెపు అజయ్, కుంట తిరుపతిరెడ్డి,అన్నాడి తిరుపతిరెడ్డి,చీకట్ల కుమారస్వామి,రాయిని రమేష్,గాజుల మహేష్,కాలేసి రాకేష్,భీమన్న,ఆదిల్,సోను, జనగాం అనిల్ కుమార్,ఎగ్గని రమేశ్,తాడిచర్ల తిరుపతి,తడిసిన నారాయణ రెడ్డి,గొట్టె మధు,అమ్ముల ఓదెలు,నేరెళ్ల సంతోష్, షారుఖ్,బొంగోని శ్రావణ్, జి.ప్రవీణ్,రాజ్ కుమార్,గుర్రం వీరయ్య,టి.సత్యనారాయణ,తణుకు ప్రభాకర్,కె.మధుకర్ రెడ్డి,తిరుపతి,రమేశ్,టి.తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## నిజమైన అర్హులకు సంక్షేమ పథకాలు అందజేయాలి..



**– ఎమ్మెల్యే కు వినతిపత్రం అందజేసిన టిడిపి నాయకులు....**

**శంకరపట్నం:ఎప్రిల్18 (మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

కరీంనగర్ జిల్లా మానకొండూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో టిడిపి అడ్ హాక్ కమిటీ పార్లమెంట్ సభ్యులు మోరే ప్రభాకర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణను కలిసి వినతిపత్రం అందజేశారు.ఇందిరమ్మ ఇండ్లు మరియు రాజీవ్ యువవికాసం పథకాల ఎంపికలో నిజమైన లబ్ధిదారులనే ఎంపిక చేయాలనీ కోరుతూ వినతిపత్రం అందజేశారు.వీటితో పాటు పాత మరియు కొత్త రేషన్ కార్డులల్లో తప్పుల సవరణ కూడా సరి చేయాలనీ కోరారు.మానకొండూర్ నియోజకవర్గం ప్రజలు ఇందిరమ్మ ఇండ్ల కోసం ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారని కానీ ఇంత వరకు లబ్ధిదారుల ఎంపిక చేయలేదని పేర్కొన్నారు.అందుకే త్వరగా లబ్ధిదారులనూ ఎంపిక చేసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు చేపట్టాలని కోరారు.రాజీవ్ యువవికాసం పథకంలో పూర్తి స్థాయిలో నిజనిజాలుగా తెలుసుకొని నిజమైన నిరుద్యోగులకే ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో బైరి తిరుపతి,షాబీర్,వెంకటేశం, కృష్ణ,కదిరే కొమురయ్య, దసారపు శ్యామ్,వీరమళ్ళు, వెంకన్న,తదితరులు ఉన్నారు.

## రైతులందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి




**ఆమనగల్. ఏప్రిల్ 18. మన వార్త ప్రతినిధి**

కల్వకుర్తి ఆమనగల్ మార్కెట్ యార్డులో మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీత తో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి. రైతులు ధాన్యంను విక్రయించేందుకు కొనుగోలుకేంద్రానికితీసుకురావాలని,దళారులను నమ్మి మోసపోవద్దని సన్నరకం వడ్లకు క్వింటాకు 500 రూపాయల బోనస్ ఇస్తున్నామని,రైతులకు ఏ ఇబ్బంది ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని కోరారు.రైతులు కొనుగోలు కేంద్రానికి నాణ్యమైన ధాన్యం తీసుకురావాలనిసూచించారు.చివరి గింజ వరకు కొంటాం అన్నారు.రైతులకు అవసరమైన,బస్తాలు తాగునీటి సౌకర్యం,ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు.మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,మన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి పేదవారికీ సన్న బియ్యం ఉచితంగా అందిస్తుందని తెలిపారు.గత ప్రభుత్వం మాటలకే పరిమితం అయ్యాయని కాంగ్రెస్ ప్రభుత్వం చేతల ప్రభుత్వం అన్నారు.రైతులు ప్రభుత్వ కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని, దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. రైతులకు ఏ ఇబ్బంది ఉన్నా తన దృష్టికి తీసుకురావాలన్నారు.వాతావరణ సూచన మేరకు ధాన్యం రాశుల వద్ద టార్పిలిన్లను అందుబాటులో ఉంచుకోవాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, తల కొండపల్లి సింగల్ విండో చైర్మన్ గట్ల కేశవరెడ్డి తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు, బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి డిగ్రీ కృష్ణ, రైతులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ అనుబంధ సంఘాల అధ్యక్షులు,కార్యదర్శులు,తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు.అధికారులు ,వ్యాపారస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ అధికారులను కలిసి కృతజ్ఞతలు తెలిపిన ఆలయ కమిటీ చైర్మన్



**జమ్మికుంట/ ఇళ్ళందకుంట,ఏప్రిల్ 18(మన వార్త ప్రతినిధి ):**
ఇల్లంతకుంట లోని శ్రీ సీతారామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేసి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేసిన పోలీసుల సేవలు చిరస్మరణీయమని ఇల్లంతకుంట ఆలయ కమిటీ చైర్మన్ ఇంగిలే రామారావు అన్నారు. శుక్రవారం జమ్మికుంట రూరల్ సీఐ సీఐ కిషోర్,పట్టణ సీఐ వరగంటి రవి ,ఇల్లంతకుంట ఎస్ఐ రాజకుమార్ ,వీణవంక ఎస్ఐ తోట తిరుపతి లను మర్యాద పూర్వకంగా కలిసి వారికి స్వామి వారి ప్రసాదం మెమొంటో కళ్యాణం అక్షింతలు అందించి వారిని శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలోధర్మకర్తలు.పరమేశ్వర్,రవికిరణ్,గోపాల్ రెడ్డి ,కిషన్ రెడ్డి,చిరంజీవి,రామ్ రెడ్డి,నాగరాజు, లావణ్య శ్రీనివాస్ ,నారాయణ రెడ్డి,రాజేందర్, మల్లేష్ తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

## ఇల్లందకుంట దేవస్థానం చైర్మన్ ను సన్మానించిన టిడబ్ల్యూజె ఎఫ్ సభ్యులు




**ఇల్లందకుంట: ఏప్రిల్ 18( మన వార్త ప్రతినిధి ):**
అపర భద్రాద్రిగా పేరుగాంచిన హుజూరాబాద్ నియోజకవర్గ పరిధి ఇళ్ళందకుంట లోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ నూతన కమిటీ చైర్మన్ ఇంగిలే రామారావు ను, పాలకవర్గాన్ని టిడబ్ల్యూజేఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు సౌడమల్ల. యోహాన్ ఆధ్వర్యంలో యూనియన్ సభ్యులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చైర్మన్ రామారావు మాట్లాడుతూ కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నాపై నమ్మకంతో ఆలయ కమిటీ చైర్మన్ గా నియమించినందుకుగాను రాష్ట్ర ముఖ్యమంత్రి కి, జిల్లా ఇన్చార్జి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, బిసి సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, నియోజకవర్గం ఇంచార్జ్ వోడితల ప్రణవ్ బాబు లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆలయాన్ని భక్తులకు అన్ని విధాలుగా సౌకర్యాలు కల్పించి ఆలయ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని, రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ద్వారా ప్రత్యేక నిధులు తీసుకొచ్చి ఆలయాన్ని అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు, టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ భూపతి సంతోష్, నియోజకవర్గ సహాయ కార్యదర్శి ఎండి ఖాజా ఖాన్,కందుకూరి రాజు,రచ్చ రవి కృష్ణ, పెద్ద సంతోష్, కండెం వంశీ,నాగపురి రాజు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు కరెంట్ సరఫరాలలో అంతరాయం..




**జమ్మికుంట, ఏప్రిల్ 18( మన వార్త ప్రతినిధి):**
మూడవ శనివారం జమ్మికుంట మండలము, వీణవంక మండలం మరియు ఇల్లందకుంట మండలము పరిధిలోని సబ్ స్టేషన్లు మెయింటెనెన్స్ కారణంగా ఉదయం 09 గంటల నుండి 11గంటల వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ అధికారులు తెలిపారు.విద్యుత్ వినియోగదారుల సహకరించాలని కోరారు.

## 24 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు లక్ష రూపాయల నిధులు విడుదల



**-జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్...**
**-ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నిర్మాణ పనులు ప్రారంభించాలి...**
**-ప్రారంభించిన లబ్ధిదారులు త్వరితగతిన నిర్మాణ పనులు పూర్తి చేసుకోవాలి...**
**-ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి...**

**ఇల్లంతకుంట ఏప్రిల్ 18 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు):**
రాజన్న సిరిసిల్ల జిల్లాలో బేస్మెంట్ వరకు ఇంటి నిర్మాణం పూర్తి చేసుకున్న 24 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు లక్ష రూపాయల నిధులు విడుదల చేసిందని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ప్రభుత్వం ప్రతి మండలంలో పైలెట్ ప్రాజెక్టు కింద ఒక గ్రామాన్ని ఎంపిక చేసి అర్హులకు మంజూరు పత్రాలు పంపిణీ చేసిందని మన రాజన్న సిరిసిల్ల జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద మొత్తం 1023 ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ పంపిణీ చేశామని అన్నారు జిల్లావ్యాప్తంగా పంపిణీ చేసిన ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ లలో 300 ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని, వీటిలో బేస్మెంట్ వరకు పనులు పూర్తి చేసుకున్న 24 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం మొదటి విడత ఆర్థిక సహాయం లక్ష రూపాయలు నేరుగా వారి బ్యాంకు ఖాతాలో జమ చేసిందని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఇందిరమ్మ ఇండ్లు ప్రొసిడింగ్స్ పొందిన లబ్ధిదారులు వెంటనే ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించు కోవాలని,ప్రభుత్వం నాలుగు దశలలో ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని గ్రీన్ ఛానల్ ద్వారా విడుదల చేస్తుందని, హౌసింగ్ శాఖ అధికారులు నిర్మాణాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని వేగంగా నిర్మించుకునేలా చూడాలని కలెక్టర్ తెలిపారు.ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

## అంతర్ జిల్లా దొంగ అల్లెపు కృష్ణ అరెస్ట్..

**- 3.5 తులాల బంగారం స్వాధీనం.**



**జమ్మికుంట, ఏప్రిల్ 18( మన వార్త ప్రతినిధి):**
పెన్షన్ ఇప్పిస్తానని మాయమాటలు చెప్పి ఆభరణాలు ఎత్తుకెళ్లిన దొంగను పోలీసులు చాకచక్యంగా పట్టుకొని కేసు నమోదు చేసిన పోలీసులు. ఏసిపి శ్రీనివాస్ జీ వివరాలను వెల్లడించారు.ఈ నెల 15 న అల్లెపురెడ్డి కమలమ్మ, కొమురెడ్డి దంపతులు కలిసి తనకు ఆరోగ్యం బాగోలేనందున జమ్మికుంటలోని వరుణ్ సాయి ఆసుపత్రికి వెళ్ళారు. ఆసుపత్రిలో డాక్టర్ లేనందున ఇంట్లోకి సామాన్లు కొనుగోలు చేయడానికి కొండూరి కాంప్లెక్స్ దగ్గరికి వెళ్ళి అక్కడ మెట్ల మీద కూర్చున్నారు. వీరు కూర్చున్న వద్దకు అల్లెపు కృష్ణ ( 47) అతను అమ్మ నేను కనపర్తి కార్యదర్శిని మీ ఇద్దరికి రూ 4000 పెన్షన్ పెట్టిస్తా, మీ ఇద్దరివి ఆధార్ కార్డు జిరాక్సు కావాలి అని నమ్మించారు. మీ ఇంటకి వెళ్తే మీరు ఎవరు లేరు. మళ్ళీ ఇప్పుడు ఇక్కడ కనబడ్డారు అని వారికి చెప్పాడు. అతని మాటలు నమ్మి కమలమ్మను అక్కడ కూర్చోమని భర్త ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకురావడానికి వెళ్ళాడు.తన భర్త వెళ్ళాక అల్లెపు కృష్ణ %×జ×జ×% బ్యాంకు ముందుకు తీసుకుని వెళ్ళి అక్కడ కూర్చొబెట్టి, అమ్మ నిన్ను ఫోటో తీయాలి కావున నీ ఒంటి మీద బంగారం ఉండకూడదు అని మాయమాటలు చెప్పి తనని మోసగించి తన మెడలో ఉన్న బంగారపు పుస్తెలతాడు గొలుసు తీసుకుని, రేషన్ కార్డు పత్రాల కోసం 40 రూపాయలు ఇచ్చి మళ్ళీ వస్తా అని చెప్పి అక్కడి నుండి వెళ్ళిపోయాడు. బంగారం విలువ సుమారు రూ. 80,000 ఉంటుంది.నిందితుడైన అల్లెపుకృష్ణ ను జమ్మికుంట పోలీసులైన సీఐ వరగంటి రవి , ఎన్ మోహన్ ,జీ సదయ్య , అబ్దుల్ ఖదీర్ , వీ శ్రీకాంత్ 48 గంటలలో పట్టుకున్నట్లు చెప్పారు. నిందితుని వద్ద నుండి జమ్మికుంట లోని రెండు తులాల బంగారం,హైదరాబాద్ పోలీస్ స్టేషన్లో తులం నర బంగారం రికవరీ చేసినట్లు ఇతనిపై జమ్మికుంటలో 3 కేసులు,హుజురాబాద్ లో 3 కేసులు, కరీంనగర్ లో 10 కేసులు రాష్ట్ర వ్యాప్తంగా 85 కేసులు నమోదు అయినట్లు, గతంలో రెండుసార్లు పీ డీ యాక్ట్ కింద నాలుగు సంవత్సరాలు జైలు శిక్ష అనుభవించినట్లు ఏ సిపి శ్రీనివాస్ జీ తెలిపారు.బయటికి వెళ్ళేటప్పుడు ఒంటరి మహిళలు,వృద్ధులు ఇలా పెన్షన్ ఇస్తా అంటే నమ్మకూడదని అలాగే తెలియని వారితో తమ వివరాలను గోప్యంగా ఉంచుకోవాలని అలాగే అనుమానితుల పట్ల చాలా జాగ్రత్తగా వ్యవహరించాలని, వృద్ధాప్య తల్లిదండ్రుల పిల్లలు తల్లిదండ్రుల విషయంలో చాలా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు.

## గంభీరావుపేట లోని పేకాట స్థావరం పై దాడి



**గంభీరావుపేట ఏప్రిల్ 18 మనవార్త ప్రతినిధి**
గంభీరావు పేట గ్రామానికి చెందిన లింగారెడ్డి సంతోష్ ఇంట్లో పేకాట ఆడుతున్నారని నమ్మకమైన సమాచారం మేరకు ఎస్సై ప్రేమానందం తన సిబ్బందితో వెళ్లి చూడగా గంభీ రావు పేట గ్రామానికి చెందిన లింగారెడ్డి సంతోష్, గుడ్ల స్వామి మరియు బోడన్నగారి సురేష్ ముగ్గురు పేకాట ఆడుతున్నారు. వీరి వద్దనుండి 2700 నగదు మరియు రెండు ఫోన్లు స్వాధీన పరుచుకొని వీరిపై కేసు నమోదు చేయడం జరిగిందని,ఎస్. ప్రేమానందం ఎస్ ఐ ఆఫ్ పోలీస్ గంభీరావుపేట ఒక ప్రకటలో తెలిపారు.

## గ్రామదేవతల పండుగ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి



**గజ్వేల్ ఏప్రిల్ 18( మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం అనంతరావుపల్లి గ్రామంలో శుక్రవారం గ్రామ దేవతల పండుగలు శ్రీశ్రీశ్రీ దుర్గాదేవి ఎల్లమ్మ మహంకాళి అమ్మ ముత్తడి పోచమ్మ మరియు నాభి శిలా దేవతల ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమం లో పాల్గొన్న గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి మాట్లాడుతూ అనంతరావుపల్లి గ్రామస్తులకు, ప్రజలకు గ్రామదేవతల అనుగ్రహం ఉండాలని అమ్మవార్లను వేడుకున్నట్లు తెలిపారు, ఈ కార్యక్రమం గజ్వేల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మొనగారి రాజు, నాయకులు బైర%శీ% రమేష్,గుంటుకు శ్రీనివాస్, జంగం రమేష్, సుఖేందర్ రెడ్డి, దామానమైన మల్లేశం, దార మల్లేశం, దావుగారి యాదం, దావుగారి కిషన్, దావుగారి రామారావు, ప్రభాకర్, నర్సింలు, కర్ణాకర్, తదితరులు పాల్గొన్నారు.